"ఇదిగో చూడు నీకు స్వీట్" అంటూ వుత్తరం చేత్తో పట్టుకుని నరసింహారావు వంట యింటి వద్దకు వచ్చేడు.


అప్పుడే భోజనాలు ముగించి వంట సామానులు సర్దుతున్న మాధవి "ఊరికే వూరించక పైకి చదవండి బాబూ!నావి అంట్ల చేతులు" అంది.

"హైదరాబాదునుండి మీ అన్నయ్య, వదిన ఏలూరు వస్తున్నారట. మనల్ని కూడా అక్కడకు రమ్మని మీ నాన్నగారు వ్రాసేరోయ్!" మాధవికి నిజంగానే స్వీటు తిన్నట్లుగానే వుంది ఆ వార్త వినగానే.

ఎన్నాళ్లకు · అన్నయ్య, వదినలతో కలసి వుండటం. అన్నయ్యకు హైదరాబాదులో ఉద్యోగం అయినాక రమ్మని రెండు మూడు ఉత్తరాలు వ్రాసేడు.

ఏమంత దూరం గనుక! అయినా వెళ్లటమే కుదరలేదు. మాధవి ‌ న్న మోహనరావు హైదరా-బాదులో ఉస్మానియా యూనివర్శిటీలో ప్రొఫెసరు వదిన నళిని. వారికి యిద్దరు పిల్లలు.

మాధవి ఆలోచనలనుండి తేరుకుని 'ఈ మాటు తప్పక మనం ఏలూరు వెడదామండి. అన్నయ్య పెళ్లి అయిన తర్వాత వదినతో నే నెప్పుడూ కలసి



వుండలేదు' అంది మాధవి గోముగా.

'ఊఁ! ఇంకేం శుభం! మీర జాలగలనా నీ యానతి అన్నాడు నరసింహారావు ఛలోక్తిగా!

నరసింహారావు వైజాగ్‌లో కాలేజీలో లెక్చరరు. మాధవి నరసింహారావులది అనుకూల దాంపత్యం. మాధవికి 30 ఏళ్ళు. శక్తికి మించిన కోరికలు కోరదు. తమ అంతస్తుకి ఆదాయానికి తగినట్లుగా సంసారం నడుపుకొస్తుంది. పిల్లలు రవి, కృష్ణ, రమ హైస్కూలులో చదువుతున్నారు. మాధవి తండ్రి మాధవరావు, తల్లి శాంతమ్మ. వారికి ఒక్క కుమారుడు, ఒక్క కుమార్తె అవటం మూలంగా బాధ్యతలు తీరిపోయి కృష్ణా, రామా అనుకుంటూ ఏలూరులో స్వంత యింట్లో వుంటున్నారు. దగ్గర పల్లెటూరిలో వున్న భూముల వ్యవసాయ అజమాయిషీ చేసికొంటూ వుంటారు.

మంచి రోజు చూసుకుని నరసింహారావు, మాధవి, పిల్లలు ఏలూరు బయలు దేరారు. మాధవి మనసు, అమ్మనూ, నాన్నగారినీ పుట్టింటిలో అన్న వదినలతో సరదాగా గడపటాన్ని వూహించుకొంటూంది. రెండు డీజిల్ యింజనులతో మెయిలు వేగంగా పోతూంది. కాని మాధవి మనోవేగం ముందు మెయిలు వేగమేపాటి!

మాధవి పుట్టింటిలో అడుగు పెడుతూనే తల్లిని చూచి నిర్విణ్ణురా లయింది. 'అమ్మా! ఆరోగ్యం బాగో లేదా?!' చిరునవ్వే అమ్మ సమాధానం.

పూర్వ స్మృతులు మాధవి మెదడులో విహరించ సాగేయి. 'అమ్మ! మమతామూర్తి. తాను వస్తున్నట్లు తెలిసే టప్పటికే బకింగ్‌హామ్ పేలస్‌లా వున్న యిల్లంతా దాటి వీధి గేటు వద్దకు మంచి నీళ్ల చెంబుతో వచ్చేది. నీ కిష్టమని ఈరోజు బంగాళా దుంప మసాలా కూర చేసేనమ్మా' అంటూ తన కోసం చేసిన లిస్టంతా చెబుతూంటే వింటూ యిద్దరూ యింట్లోకొచ్చే వారు.

నాన్నగారు 'మాధవి కోసం మంచి మీగడ పెరుగు తీసి వుంచేవా' అనేవారు.

మాధవి వర్తమానంలోకి వచ్చింది 'అన్నయ్యా, వదిన ఏరమ్మా!'

మాట విని అన్నయ్య గదిలోంచి వస్తూ "ఏం మాధవీ, ఏమండీ బావగారూ కులాసానా, పిల్లల్ని కూడా తీసికొచ్చావే" అన్నాడు.

మాధవి మనస్సు గతుక్కుమంది. ఎప్పుడూ మాధవి పిల్లలని తీసికొనే పుట్టింటి కొచ్చేది. అమ్మ

వాళ్ళకి రక రకాల స్వీట్లు చేసి పెట్టేది. అన్నయ్యా, నాన్నగారు వాళ్ళతో ఆడుతూ కాలక్షేపం చేసేవారు.

'వదిన ఏది అన్నయ్యా! మనమంతా కలసివుండే అవకాశం ఇన్నాళ్ళకి వచ్చింది' అంది మాధవి.

'వదినకి కొంచెం తలనొప్పిగా వుందిట. మాత్ర వేసికొని కాఫీ త్రాగి పడుకుంది' అన్నాడు. 'వదినా! ఎనాళ్ళ కెనాళ్ళకీ అదృష్టం' అంది.

'వచ్చేవా! రావేమో అనుకున్నాను' అంది నళిని ముక్తసరిగా!

మాధవి మనస్సు గతంలోకి మళ్ళింది.


తను అత్తవారింటికి వెళ్ళి వచ్చిన కొత్తల్లో తల్లీ, తండ్రీ అన్నగారే కాకుండా పిన తండ్రులు, పిన తల్లులూ, తాతగారూ, నాయనమ్మ ఎంతో ఆప్యాయతతో ఎదురొచ్చి ఆహ్వానంగా లోనికి తీసి కొచ్చేవారు. అన్నయ్య ఎంతో చిలిపిగా నవ్వించి కవ్వించేవాడు. వయసులు పెరిగిన కొలదీ మమతలు కరువవుతాయా!

మర్నాడు వదిన నళిని యింకా నిద్ర లేవలేదు.

తల్లి బియ్యం కొలవమంటే మాధవి బియ్యం డ్రమ్ములో నుండి బియ్యం తీస్తూంది. మోహనరావు గిన్నెలోని బియ్యం వైపు చూస్తూ మాకు ఆ గిన్నెలో రైస్ 15 రోజులు సరిపోతాయి అన్నాడు. అమ్మ స్వీట్లు చేస్తూంటే ఎంత వద్దన్నా తనని బతిమలాడి చాటు చాటుగా కొసిరి కొసిరి పట్టు కెళ్ళే అన్నయ్యేనా యీ మాటలు అంటున్నది. అన్నయ్య వద్దించెయ్యండమ్మా మాధవీ అన్నారు మాధవరావుగారు.

రాత్రి పడుకుందే గానీ మాధవికి నిద్ర పట్టలేదు. గతానికీ, వర్తమానానికీ వద్దన్నా పోలికలు, భావాలు దొంతరలుగా రాసాగాయి. 'అమ్మ! ఎంత నిండగా ఉండేది. మా చదువులు పూర్తి అయి నాకూ, అన్నయ్యకి వుజ్వల భవిష్యత్తు కలగాలనీ అహర్నిశలూ అచ్యుతుడిని అర్చించే అమ్మ, ఎప్పుడూ వుత్సాహంగా నవ్వుతూ తన పిల్లల బంగారు భవిష్యత్తునే గమ్యంకోసం కృషి చేసే అమ్మ – సంపాదనవరుడై అన్నయ్య ఒక యింటి వాడైతే బాధ్యతలన్నీ తీరి భగవద్ధ్యానంలో గడపవచ్చు అంటూ చురుకుగా తిరిగే నాన్నగారు – విజయవాడలోని కృష్ణా నదిలా – గంభీరంగా వుత్సాహంగా వుండేవారు. ఇప్పుడో! సాగర సంగమం వద్ద నదిలా కనబడుతుంది గానీ కోడళ్ళు వచ్చిం తర్వాత, కొడుకులు ప్రాజ్ఞులైన తర్వాత వారి తల్లి తండ్రుల సమస్యలు వాటి పరిష్కారం గురించి తా నెక్కడా చదివినట్లు గుర్తు లేదు. బహుశా సాహిత్యకారులు ఈ విషయమ్మై కూడా చర్చలు జరిపి పరిష్కారం సూచించే రోజులు రావచ్చు అనుకుంటూ ఆ రాత్రికి మాధవి నిద్రా దేవి ఒడిలో నికి ఒరిగి పోయింది.

అన్నయ్యా, వదిన పిల్లలతో వారం రోజులు గడిచాయి. మాధవి ఏదో మెకానికల్‌గా తిరుగుతూంది, పని చేస్తోందిగానీ మెదడు మాత్రం క్షణం తీరిక లేకుండా ఆలోచిస్తూంది




మాటలు మాధవి అయోమయంగా విన్నది.

'అమ్మాయ్ లేచిందేమో కాఫీ పెచ్చు పెట్టి ఇయ్యమ్మా మాధవీ' అంది తల్లి పని హడావిడిలో.

మాధవి మెదడు మళ్ళీ పని చేయటం ప్రారంభించింది.

తన ఆడ బడుచులకి తాను కాఫీ కలిపి ఇవ్వటమే కానీ తాను ఎప్పుడూ వారిచేత కాఫీ కలిపించుకున్నట్లు గుర్తు లేదు.

కాలం మారిందా!


రాత్రి 8 గంట లయింది. వదినా అన్నయ్యలకు పెందలాడే భోజనం అలవాటు. వాళ్ళకు వున్నారు. తర్వాత మాటల ధోరణిలో మాధవికి – అమ్మకీ, నాన్నగార్కి డబ్బుతో పని వుండదుగనుక పొలం బేరం పెట్టమని వదిన, అన్నయ్య అన్నారుట.

'కోడలు వస్తుంది, వస్తుందని సంతోషమే కాని కోడలు ఒక పెద్ద కత్తెర పట్టుకొస్తుందని, ఎక్కడో పత్రికలో చదివినట్లు మాధవికి గుర్తు వచ్చింది.

ఈమధ్య ఎక్కడ చదివినా వరకట్నాల మూలంగా, అల్లుళ్ళ జులుం మూలంగా వచ్చే ఆడ పిల్లల తండ్రుల సమస్యలూ – వాటి పరిష్కారం మాత్రమే అమ్మ, నాన్నగారి ముఖాల్లో మళ్ళీ పూర్వపు వుత్సాహం, కార్యశీలత తాను తిరిగి తీసుకు రాగలదా? ఈ విషయంలో కుమార్తెగా తనకేమ్మైనా బాధ్యత వుందా, హక్కు వుందా?

మోహనరావు అనుకున్న ప్రకారం పొలంబేరం పెట్టటం జరిగింది.

మూగవాడికి విపరీతమయిన బాధ కలిగితే ఆ బాధంతా ముఖ కవళికల ద్వారా మాత్రమే వ్యక్తం అయేటట్లు మాధవరావుగారి ముఖంలో మాటల




కందని వేదన కనబడుతూంది.

ఈ పరిస్థితులలో తాను వారికి ఏమాత్రమైనా కనీసం రోహిణీకార్తెలో పడే స్వల్పమైన జల్లులాగాకైనా వుపశాంతినివ్వగలదా?

తన భర్త చాలా వుత్తముడు గదా! అత్తమామలు అతనికి ఆవసర సమయాలలో తల్లి దండ్రుల వలె ఆదుకున్న సందర్భాలు అతని మనః ఫలకము మీద ముద్రవేసే వుంటాయిగదా! తన అత్తమామలకి మనశ్శాంతి కలిగించే విషయంలో తనకి బాధ్యత ఏమైనా వుందని ఆయన అనుకుంటున్నారా? ఈ విషయంలో ఆయనతో సంప్రతిస్తే ఎలా వుంటుంది! ఆయన ఏమైనా పరిష్కారం చూపించగలరా?

ఆలోచనలతో మాధవి ఆ రాత్రి మూగదే అయింది. ఒక్కమాట నోటినుండి రావటం లేదు. ఒక్కక్షణం కూడా మనస్సు ఆలోచించడం మానలేదు. మాధవి నిద్రపోవటం లేదని గ్రహించిన నరసింహారావు "ఏమిటోయ్! అలా మౌనంగా వున్నావు. ఒంట్లో బాగోలేదా?" అని మాధవి ఆలోచనలకి ఆనకట్టవేసేడు.

"స్కూళ్ళు ఇంక రెండు రోజులలో రిఓపెన్ చేస్తారు. మన ప్రయాణానికి ముహూర్తం పెట్టు" అన్నాడు మళ్ళీ.

తెల్లవారింది. మాధవి తల్లితో "నీవు నాన్నగారు ఎప్పుడూ వైజాగ్ రానేలేదాయె మీ ఆరోగ్యానికి వైజాగ్ వాతావరణం చాలా బాగుంటుంది. మనుమలతో కాలక్షేపం చేద్దురుగాని." ప్రక్కనే కాఫీ తాగుతున్న నరసింహారావు కూడా! "అవునండీ! అత్తయ్యగారూ! మీరు నన్ను పెద్దకొడుకు అని అంటారు గదా? మోహన్ ఒకటీ నేను ఒకటీ కాదు. మీరు విశాఖ తప్పక మాతో రండి అన్నాడు. ప్రక్కనే వున్న మోహనరావు ఏమీ మాట్లాడలేదు. అతని ముఖంలో మాత్రం పెద్ద యీవిడకి అమ్మ నాన్నలమీద ప్రేమ ఎక్కువయింది అన్నట్లు భావం స్పష్టంగా కనబడుతూంది. ఒక్కొక్కసారి కంటి చూపులోనే కోటి అర్థాలు కనబడుతాయి. నోటితో మాట్లాడితే సమాధానం చెప్పే అవసరం వస్తుందిగానే కంటి చూపుకి మౌనమే సమాధానం గదా?

మూడవరోజున మాధవి వాళ్ళు తల్లితండ్రిని తీసికొని వైజాగ్ వెళ్ళేరు. మాధవి మనస్సుకి కొంచెం తృప్తిగానే వుంది యిప్పుడు పెళ్ళయి యిన్నాళ్ళయినా తల్లి తండ్రి తమ ఇంటికి ఎప్పుడూ రానేలేదు.

వారం రోజులనుండీ శాంతమ్మగారు వియ్యపురాలితోను మనుమలతోనూ బాగానే కాలక్షేపం చేస్తున్నారు. మాధవరావుగారి మొహంలో మాత్రం ఏదో వేదన అసంతృప్తి స్పష్టంగా కనిపిస్తూంది. తన పిల్లలని భుజాలమీద ఎక్కించుకుని పాటలు నేర్పి కర్రసాము నేర్పిన తన తండ్రి ముఖంలో ఎంతమార్పు. భగవంతుడు నిర్గుణుడు, నిరాకారుడు అంటారు గదా! అంటే అసలు భగవంతునికి రూపమేలేదు అని కాదు దాని అర్థం. భగవంతుడు ఎప్పుడు ఏ రూపం, ఏ ఆకారం ధరిస్తాడో ఎవరూ నిర్ణయించలేరుగదా! అంశ అంశీ భారం, అద్వైత సిద్ధాంతం చెప్పినట్లుగానే మానవుని మనస్సు కూడా వారి యొక్క బాధ్యతలని బట్టి, సామాజిక ఆచారాలు, కట్టుబాట్లని బట్టి, వయోభేదాన్ని బట్టి మారుతూంటుంది కాబోలు.

"ఆడపిల్ల వివాహం అయ్యేవరకూ ఆ పిల్ల బాధ్యతలు, హక్కులు, బాగోగులు తల్లిదండ్రులకే, కానీ యింకొక యింటికి వెళ్ళిన తర్వాత వారి యింట్లో వారం రోజులుండటం కూడా శత్రువుల యింట్లో ఆతిధ్యంలా వుంటుందా? అవును మరి ఆడపిల్లయింటి పేరు మారి పరాయిదయింది గదా! మనదనుకుంటే మాత్రం సంఘం వూరుకుంటుందా!

ప్రతివారి మనస్సులో అంతేనేమో. ఒకప్పుడు తను లేనిదే అన్నయ్య ఏమీ తినేవాడుకాదు. ఇప్పుడు అన్నయ్య, తనూ సంవత్సరాల తరబడి ఒకళ్ళని ఒకళ్ళు చూసుకోకుండా వుండటం లేదూ! ఇప్పుడు స్వీట్ యిష్టం వుండచ్చు. కొన్నాళ్ళకి ఆ యిష్టం మారిపోయి హాట్ రుచిగా వుండవచ్చు.

ఆవిధంగానే అమ్మకూ నాన్నగార్కి తనమీద హక్కు పోయిందన్నమాట. ఈ వరుసలో మాధవి మనసు పరుగులు పెడ్తూంది.

మధ్యాహ్నం భోజనాల తర్వాత మాధవి అత్తగారితో పిచ్చాపాటీ మాట్లాడటానికి ప్రక్కింటి సుభద్రమ్మగారు వచ్చింది. వియ్యపురాలితో పాటు శాంతమ్మగారు కూడా అక్కడ కూర్చుంది.

'ఈవిడ మీ వియ్యపురాలా అమ్మా! వచ్చి ఎన్నాళ్ళయిందీ. ఏమిటో నన్ను మద్రాసులో వున్న మా అమ్మాయి వచ్చి వైద్యం చేయించుకోమంటుంది గానీ – ఏం వెడతామండీ కూతురింటికి వదినగారూ!' అని దీర్ఘాలు తీసింది సుభద్రమ్మ.

ఆ మాటలు వింటూనే శాంతమ్మగారి మొహం వివర్ణం అయిపోయింది. అసలే తెల్లని మనిషేమో! పిండి బొమ్మే అయింది.

ఇతరులని బాణాలలాంటి మాటల్తో బాధిస్తే కలిగే ఆనందం ఎల్లాటిదో ఆ విషయం ఆ కోవలో వారే సాహిత్య సృష్టి చేస్తే గానీ మనకి తెలవదు.

నళిని మేనమామగారు ఆ వూళ్ళో వుంటున్నారట. వాళ్ళు మాధవరావునీ, శాంతమ్మగారినీ చూడటానికి వచ్చేరు. నళిని మేనమామ భార్య మేఘంలేని పిడుగులా 'ఏమే! అమ్మాయీ! మీ అమ్మ బంగారం అంతా నీ ఒక్క దానివే తీసికుందామనుకుంటున్నావా? తద్దినాలు పెట్టేది కొడుకూ కోడలూ సుమీ. అంది. మాధవి ముఖంలో కత్తి వాటుకి నెత్తురు చుక్క లేదు. 'ఏమిటీ నేను అమ్మ బంగారం తీసుకుందామని అమ్మా వాళ్ళని యిక్కడికి తీసి కొచ్చానా? నిజం చెప్పాలంటే అమ్మ వంటి మీద వున్న వస్తువుల వివరాలు గురించి తాను యింత వరకూ ఎప్పుడూ ఆలోచించనే లేదు. 'యద్భావం తద్భవతి' అని ముందుకే అన్నారేమో!

మరునాడు ప్రొద్దున్నే 'ఈ రోజు మధ్యాహ్నం 12 గంటలకు మెయిలుందిటమ్మా! మేము ఆ బండికి వెడతాము' అంది శాంతమ్మగారు. తాను అమ్మకీ నాన్నగారికీ కొంతయినా వుపశమనం కలిగించాలని తీసి కొచ్చింది. తానేమయినా ఉపశమనం కలిగించిందా? మరింత పెంచిందా!

ఆడ పిల్లలు పెళ్ళిళ్ళయి అత్తవారిళ్ళకు వెడతారు. మగ పిల్లలు ఉద్యోగాలమీద పొరుగూళ్ళు వెడతారు తమ భార్యలతో. మిగిలిన ముసలి దంపతులు తమ వార్ధక్యంలో ఏం చేయాలి? అల్లుడు మంచి వాడయినా కూతురింటికి వెడితే లోకం వూరుకుంటుందా! లోకంతో మనకేమిటనుకోవాలా? కోడలు మూతి ముడుచుకుంటే, కొడుకు మౌనం వహిస్తుంటే అక్కడ మనశ్శాంతి లభిస్తుందా! మనుమలలో మనశ్శాంతి వెతుక్కోవాలా?

కొద్దో గొప్పో వసతి వుంటే స్వగ్రామంలో క్లుప్తంగా జీవిస్తే నిండ తనం నిలుస్తుందా? వాన ప్రస్థాశ్రమం పూర్వకాలంలోది గుర్తు తెచ్చుకోవాలా?

విదేశాలలో లాగా మన దేశంలో కూడా వృద్ధులకు

# పూజలో మధ్యే విఘ్నం కలిగితే.....

సాధారణంగా మానవులు పూజలు ఏదో కోరిక మనస్సులో ఉంచుకొనే జరపుతూ ఉంటారు. అలా కాకుండా సర్వ సాధారణంగా జరిగే వినాయక పూజ, లక్ష్మీ పూజ మొదలైనవి కూడా "ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం" అనే సంకల్పంతో నే జరుగుతాయి. ఏ పూజ అయినా చిత్త శుద్ధితో స్థిరంగా కూర్చుని జరుపవలసినదే! ఆ పూజ నిర్విఘ్నంగా జరిగితే సంకల్పం నెరవేరుతుంది. పూజలో నడుమ విఘ్నం కలిగితే సంకల్పం నెరవేరక పోవడమే కాక విపరీత ఫలం కలుగుతుంది.

రావణుడు రాజుల నందరినీ జయించాననే గర్వంతో కార్తవీర్యార్జునుడిపైకి వెళ్ళాలని సంకల్పించి, అతని రాజధాని అయిన మాహిష్మతీ నగరానికి వెళ్ళాడు. తమ మహారాజు అక్కడ లేడనీ, యువతులతో కూడా శర్మదా నదికి వెళ్ళాడనీ మంత్రులు చెప్పారు.

"ఓహో! నేను వస్తున్నానని భయపడి మీరాజు పారిపోయాడా?" అని అంటూ రావణుడు తానూ ఆ నర్మదా నదికే

బులుసు వేంకట రమణయ్య

వెళ్ళాడు. అర్జున చక్రవర్తి యితరులవంటివాడు కాడనీ, శివుని పూజించి, ఆ దేవుని అనుగ్రహంవల్ల విజయం సాధించవచ్చుననీ నిశ్చయించి, అతడు ఆ నదీ తీరమందలి ఇసుక తిన్నెపయి శివలింగాన్ని ప్రతిష్ఠించి నియమంతో పూజ ప్రారంభించాడు. ఆ సమయయిలో కార్తవీర్యార్జునుడు, తన సహస్ర బాహువులతో నదీ ప్రవాహానికి అడ్డంగా కట్ట కట్టి, ప్రవాహాన్ని అడ్డి జల క్రీడ లాడసాగినాడు. అడ్డు తగిలినందున నదీ ప్రవాహం పడమటి దిక్కున ప్రవహింపలేక తన మార్గాన్ని తూర్పుగా మళ్ళించింది. ఆ ప్రవాహం రావణుడు కూర్చున్న సైకతం ఆక్రమించి పూజా ద్రవ్యాలను ధ్వంసం చేసింది. ఆ నది పొంగడానికి కారణం తెలుసుకొని రమ్మని రావణుడు మంత్రులను పంపాడు. వారు విషయం తెలిసికొని వచ్చి అర్జున చక్రవర్తి నదికి అడ్డంగా కట్ట కట్టి ప్రవాహాన్ని మళ్ళించాడనీ, ఆ ప్రవాహం వల్లనే పూజా ద్రవ్యాలు కొట్టుకుపోయాయని చెప్పారు. పూజలో ఉన్న రావణుడు, కోపంతో తటాలున లేచి కార్తవీర్యునితో పోరాడుటకు సిద్ధమయ్యాడు. శివ పూజ సగంలో నిలిచిపోయింది. ఇలావిఘ్నం కలగడంవల్ల రావణుని సంకల్పం నెరవేరలేదు. విపరీత ఫలమే కలిగింది. విజయానికి బదులుగా కార్తవీర్యునితోడి యుద్ధంలో అపజయమే కలిగింది. ఆ చక్రవర్తి రావణుని బంధించి చెరలో ఉంచడం జరిగింది. అందువల్ల పూజ చేసేటప్పుడు మనశ్శరీరాలు రెండిటికీ చలనం ఉండకూడదు. □



శాంతిని కల్పించే స్థావరాలేవైనా వున్నాయా!

*  *  *

మాధవరావు శాంతమ్మ ఏలూరు వెళ్ళి 15 రోజులయింది మాధవి సాయంకాలం స్కూలు నుండి వచ్చే పిల్లలకోసం ఎదురు చూస్తూ వీధి గదిలో నిలుచునివుంది ఇంతలో పోస్టుమేన్ ఒక జాబు యిచ్చి వెళ్ళాడు.

'అమ్మా! మాధవీ! మేము క్షేమంగా చేరాము. చి. రవి, కృష్ణ, రమ బాగా చదువుకుంటున్నారని తలుస్తాను. అన్నట్లు మన యింట్లో ఉత్తరభాగం, దక్షిణ భాగం ఏద్దె కిమ్మని బలవంతం చేస్తే యిచ్చేను అద్దె కున్న వాళ్ళకి మన రవి, కృష్ణ, రమ వయసు పిల్ల లున్నారు వాళ్ళు అచ్చంగా మన వాళ్ళలాగే మా దగ్గఱ ఎంతో చనువుగా వుంటున్నారు. కాలక్షేపం బాగానే అవుతూంది పేపరు ఏజన్సీ కూడా తీసుకున్నాను మీ క్షేమ సమాచారములు వెంట వెంటనే తెలుపుతూండండి' ఇట్లు మాధవరావు

ఉత్తరం చాలా సాదాగా వున్నా నాన్నగారిలో-నూతనోత్సాహం కలిగినట్లు మాధవికి అనిపించింది. అమ్మా నాన్నగారు ప్రక్క వాళ్ల పిల్లలలో తమ మనుమల్ని చూసుకుంటున్నారు. తన వారు, పైవారు అను భేదము లేకుండా అందరినీ సమానంగా చూడగలగాలంటే అందుకు చాలా సాధన, మనో నిబ్బరం అవసరం.

ఒక కొత్త సమస్య మన ఎదుట నిలిచినపుడు కొంత సేపు కలవరపడటం తర్వాత పరిష్కారమార్గం ఆలోచించి అనుసరించటం సహజం కాబోలు. అమ్మ నాన్నగారి జీవితం యిటువంటి కొంతమంది వృద్ధ దంపతులకు వేక్సినేషన్‌లా పని చేయవచ్చు మనం వూహించని కష్టాలను ఎదుర్కోవటం వాటిని పరిష్కరించుకోవటం కొంచెం తేలికే!

తాము కన్న వాళ్ళమీద మమతాను బంధాలు పెంచుకోవటం మానవ సహజం వారు దూరంగా వున్నప్పుడు, వారిలో మమత కరువైనప్పుడు పిల్లన గ్రోవిలో వలె శరీరమంతా కూడా శూన్యంగా అనిపించటం కూడా అంత సహజమే! ఎప్పటికప్పుడు కొత్త గాలిని నింపి కొత్త నాదాలు పలికించటంలో నే వుంది జీవిత గమనమంతా!

ఇంతవరకూ పెను గాలికి అల్ల కల్లోలమైన అలలవలె చెలరేగేయి మాధవి మనస్సులో భావ తరంగాలు. ఇప్పుడు మాత్రం ప్రశాంత వాతావరణంలోని మానస సరోవరంవలెవుంది ఆమె మనసు.